## ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించాలి




రాజంపేటలో ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నేతలు

రాజంపేట, సెప్టెంబర్24 ప్రభాతవార్త

రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఇది కార్మిక చట్టాలను హరించడమేనని ఏఐటియుసి నేతలు ధ్వజమెత్తారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజంపేట బైపాస్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో కార్మికుల పనిగంటలను 8 నుంచి 13కు పెంచుతూ శాసనసభ, శాసనమండలి చేసిన తీర్మానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ డిమాండ్ చేశారు. గత 13 సంవత్సరాలుగా కనీస వేతనాలను ప్రభుత్వం సవరించలేదని, తక్షణమే కనీస వేతనాలను ప్రస్తుత ధరలకనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తుంటే అందుకు విరుద్ధంగా కార్మిక వ్యతిరేక చర్యలకు కూటమి ప్రభుత్వం పూనుకుంటున్నదని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల శ్రమను దోపిడి చేసేందుకు పని గంటలు పెంచిందని ఆరోపించారు. కార్మికులకు నష్టదాయకంగా పనిగంటలను, పని విస్తృతిని పెంచడం, ఓవర్ టైమ్ కాలాన్ని రెట్టింపు చేయడం, మహిళల చేత రాత్రిపూట పని వంటివి పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించడానికే అన్నారు. మహిళలకు కల్పించాల్సిన సౌకర్యాలను, రక్షణను యాజమాన్యాలు కల్పించడం లేదన్నారు. యాజమాన్యాలు మరింత దోపిడీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి రమణ, సురేష్, మోలా, నరసింహులు ,రవిరాఘవేంద్ర ,రమేష్ ,తులసినాయక్ ,అంజి, తదితరులు పాల్గొన్నారు.

## మైభారత్ వాలంటీర్‌గా సేవలు అందించాలి

పీలేరు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

టీబి. వ్యాధి లేని సమాజ స్థాపన కోసం విద్యార్థులు మై భారత్ వాలంటీర్‌గా సేవలు అందించాలని అని డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ. రమేష్ బాబు అన్నారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా వాయల్పాడులోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి అధ్యక్షతన విద్యార్థులకు టి.బి వ్యాధి (క్షయ)లేని సమాజం నిర్మాణం కొరకు విద్యార్థులు మై భారత్ వాలంటీర్‌గా చేరి టిబిపై యుద్ధం చేయడానికి ఎలా సన్నద్ధం కావాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మై భారత్ వాలంటీర్ పోర్టల్‌లో ఎన్.ఎస్.ఎస్ (జాతీయ సేవా పథకం)వాలంటీర్‌లు అందరు నమోదు చేసుకొని నవ భారత నిర్మాణం, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ, కౌన్సిలింగ్, మానసిక పరిపక్వత, మనోధైర్యం నింపడానికి ఉండాల్సిన లౌక్యం వంటి వాటిపై ఆన్లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు రాత్రిపూట జ్వరం, గళ్లలో రక్తం, టిబి వ్యాధి అని అనుమానించి ఆశాకార్యకర్తను సంప్రదించి ప్రభుత్వ అస్పత్రిలో గళ్ళ పరీక్షలు చేయించాలన్నారు. గళ్ళ పరీక్షలో ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ ఐతే ఆరు నెలలు మందులు డాట్స్ ఆధ్వర్యంలో తినాలి. అనంతరం టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి విద్యార్థులను నిశ్చాయ్ మిత్రలుగా రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం టి. బి. ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి, అధ్యాపక బృందము, టి.బి. ల్యాబ్ పర్యవేక్షకులు భూపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

గాలివీడు, సెప్టెంబర్ 24(ప్రభాతవార్త):

వడిశలంకపల్లి వద్ద జరిగిన రోడ్డు ర్పమాదంలో వై.రమణయ్య(51) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు సత్యసాయి జిల్లా ఎన్‌పీ కుంట మండలం గూటిబయళు గ్రామానికి చెందిన రమణయ్య, నరసింహులు కలిసి ద్విచక్రవాహనంపై పెళ్లి పత్రికలను పంచుతూ గాలివీడు మీదుగా రాయచోటికి ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో వడిశలంకపల్లి వద్ద అదుపు తప్పి కిందపడటంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించగా రమణయ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కడపకు తరలించినట్లు సమాచారం.

## డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

పీలేరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: :



స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలం దొడ్డిపల్లి గ్రామంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొల్ల కిషోర్ నాయుడు, జనసేన పార్టీ పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిజిటల్ రేషన్ కార్డులు వినియోగదారుల సమాచార భద్రతకు, అలాగే ప్రభుత్వం అందించే పథకాల క్రమబద్ధీకరణకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. డిజిటల్ రేషన్ కార్డుల వల్ల లబ్ధిదారులు ఇకపై సులభంగా రేషన్ వస్తువులను పొందగలగడం, అలాగే ప్రభుత్వం అందించే ఇతర సబ్సిడీలు, సంక్షేమ పథకాలు పారదర్శకంగా లభించడం సాధ్యమవుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గురు మోహన్, కార్యదర్శి రాజేష్, పార్టీ నాయకులు సుబ్బు, బాలు, గణేష్, నాగరాజా, తేజ, అలాగే కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమతుల ఆహారం సంపూర్ణ ఆరోగ్యం

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 24,ప్రభాతవార్త



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సిడిపిఓ జహరాబీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సుపోషిత్ భారత్ సంక్షం భారత్ కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిడిపిఓ జహరబి మాట్లాడుతూ సుపోసిత్ భారత్ సక్షం భారత్‌లో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగనవాడీ కార్యకర్తలకు సూచించారు. గర్భిణీలు పౌష్టికాహారంతో పాటు కూరగాయలను కూడా బాగా తీసుకోవాలన్నారు. అందువల్ల కలిగే లాభాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ దాదిబి, అంగనవాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన కుప్పాల

సిద్ధవటం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



కడప జిల్లా కు నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఎస్పి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే శాలువాతో సన్మానించారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణతో దుర్గమ్మ

సిద్ధవటం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



సిద్ధవటం మండలం శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సంబరాలు వై బోవ హితంగా జరుగుతున్నాయి మండలంలోని సాయి నగర్ గ్రామంలో బుధవారం దుర్గమ్మ, అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణతో 3 వ రోజు భక్తులకు దర్శనమిచ్చింది ఉత్సవాల నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు ఆలయ పూజారి అమర్నాథ్ శర్మ బుధవారం మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్త రామభద్రయ్య కుమారులు, పుత్త బాబు, నాగభూషణం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి ఉత్సవాలు వై బోవహితంగా జరుగుతున్నాయని ప్రతిరోజు సాయంత్రం ప్రత్యేక కోలాటాలు వచ్చిన భక్తులకు ప్రసాదాలు ఏర్పాటు చేశామని దసరా వేడుకల్లో అమ్మవారిని కొలిచిన భక్తులకు, సకల భోగ్యాలు అనుగ్రహం ఉంటుందని ఆలయ పూజారి అమర్నాథ్ శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

బద్వేలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, దేశం బాగుంటుందని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని తిప్పనపల్లె విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో బుధవారం స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు తిరుపతిరెడ్డి, వైద్య అధికారి రాజేష్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఆహార అలవాట్లు, పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కాకుండా ప్రతిరోజు ఆశాలు సిబ్బంది చేత లార్వా, ఫీవర్ సర్వేలు చేయిస్తునమనారు. ఈ కార్యక్రమంలో డిపి ఎమ్‌హో శంభో ప్రసాద్, సిహెచ్‌వో చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది వీరి జనార్దన్‌రావు, సిహెచ్‌ఓలు ప్రభావతి ,శుభలేఖ, శిరీష, ఏఎన్‌ఎం మల్లీశ్వరి ఆశాలు ఈ శిబిరంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని వివిధ జబ్బులకు పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది.

## దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవలి

బద్వేలు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు అన్నారు. పట్టణంలోని గాండ్ల వీధి సచివాలయం పరిధిలోని బంకపాలెం దిగువ పాలెంలలో బుధవారం లార్వా జ్వరం ఇంటింటి సర్వే జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మట్లాడుతు మలేరియా డెంగు చికెన్ గునియా బోధకాలు మెదడు వాపు వ్యాధులు వైరల్ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలన్నారు. దోమతెరలు వేసుకోవాలి, నిండు వస్త్రములు ధరించి పడుకోవాలి వేపాకు పొగ వేసుకోవలెను వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిహెచ్ఎ సొద్దల శ్రీరామయ్య ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## సంబేపల్లి వాసికి జాతీయ అవార్డు

మదనపల్లెక్రైం/సంబేపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :



అవార్డు అందుకుంటున్న జనార్ధన్

అన్నమయ్య జిల్లా సంబేపల్లి వాసి జనార్ధన్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కింది. మదనపల్లె నవోదయ విద్యాలయంలో విద్యను అభ్యసించి, తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్న జనార్ధన్ చేసిన సేవలను గుర్తించి జాతీయస్థాయి నవోదయన్ సూపర్ పురస్కారంను అందజేశారు. ఈనెల 21న పూణేలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కేవలం ముగ్గురికి మాత్రమే అవార్డు రాగా, అందులో జనార్ధన్‌కు అవార్డు దక్కటం విశేషం. సంబేపల్లి మండలం పేయాల వాండ్లపల్లిలో జన్మించిన జనార్ధన్ చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించినా, అధైర్యపడకుండా కూలీపనులు చేసుకుంటూనే విద్యాభ్యాస్యంను కొనసాగించారు. 1992వ సంవత్సరంలో నవోదయ విద్యాలయం నిర్వహించిన ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఇంటర్మీడియట్ వరూ విద్యను కొనసాగించారు. ప్రస్థుతం తిరుమలలో ఉద్యోగం చేస్తున్నారు. జనార్ధన్‌కు అవార్డు రావటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## సెలవులు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :




ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల జయరాజు, రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్ చేశారు. విద్యార్థులను టీచర్లను దసరా సెలవులలో తప్పకుండా రావాలని, రాకుంటే ఫెయిలవుతారని బెదిరిస్తున్నారన్నారని ఉపాధ్యాయులు వాపోయారు. కార్యక్రమంలో బయన్న ప్రవీణు పాల్గొన్నారు.

## రైతులకు వరం కిసాన్ ధన్ ఆరోగ్య యోజన

లక్కిరెడ్డిపల్లి ; సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



రైతులకు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన పథకం ఒక వరం లాంటిదని ఆర్గనైజర మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం మండలంలోనీ పర్వతరెడ్డిగారిపల్లి, అప్పకొండయ్యగారిపల్లి, గంగనపల్లి గ్రామాలలోని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం. ఈ పథకం ద్వారా రైతులు సభ్యత్వం తీసుకోవడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కో ఆర్డినేటర కే. మల్లికార్జున, కడప అన్నమయ్య జిల్లాల అవేర్నెస్ మేనేజర్ సంపత్, రాయలసీమ అవేర్నెస్ మేనేజర్ మణికంత, మేనేజర్ సాయి ఇంకా సంస్థ ప్రతినిధులు రమాదేవి హరికృష్ణ తేజ, మండల కోఆర్డినేటర్లు పి తేజ, రహమత్ జాన్, శివ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరణ

దువ్వూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవోగా జే.సుబ్బారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ పదోన్నతిపై అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఉపాధి హామీ పథకంలో మైదుకూరులో ఏపిడిగా పనిచేస్తున్న సుబ్బారెడ్డిని దువ్వూరు ఎంపీడీవోగా నియమించారు.

# ప్రతి ఒక్కరూ అన్నం పెట్టే రైతులను గౌరవించాలి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ అన్నం పెట్టే రైతులను గౌరవించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టిబి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా వద్ది సురేఖ, వైస్ ఛైర్మన్‌గా పట్నం లక్ష్మణ్, డైరెక్టర్లుగా మంచి నాగేంద్రమ్మ, వేల్పుల పద్మలత, మార్తల రాధ, వనం రమాదేవి, ముత్యాల పద్మజ, నక్కా రాణి, కొంకి సుమలత, ఇంటి రెడ్డెమ్మ, గొర్ల నరసింహ రావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, యన్నం దిలీప్ కుమార్ రెడ్డి, వెంకటప్ప గారి సుధాకర్, దాదాసాహెబ్ గారి షరీఫ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. దళారీల వలనే రైతులకు సరైన గిట్టుబాటు ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డితో నేర్చుకోవాల్సిన చాలా ఉన్నాయన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికైనా తాను సహకరించేందుకు ముందుంటానన్నారు. కార్పోరేషన్ ఛైర్మన్ పదవి కూడా జిల్లాకు కేటాయించాలని సిఎంను కోరామని, ప్రొద్దుటూరులో అర్హులు వున్నారని, అందరికీ ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వద్ది సురేఖ, వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్ మాట్లాడుతూ తమకు పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి, సహకరించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కి, కూటమి నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి తలారి పుల్లయ్య తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ అవార్డు - 2025

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



ద్యుమాట్రిక్స్ ఫౌండేషన్ ప్రకటించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు - 2025 ను ఆచార్య డాక్టర్ ఎం. సుబ్బారావు అందుకున్నారు. డాక్టర్ సుబ్బారావు బోధన, పరిశోధన, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలలో దీర్ఘకాలంగా అచంచలమైన కృషి చేసి, ఉన్నత విద్యా రంగానికి విశేషమైన సేవలు అందిస్తున్నారు. ప్రత్యేకించి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఆయన చేసిన వినూత్న పరిశోధనలు, సృజనాత్మక బోధన పద్ధతులు, విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఆయన చూపిన దూరదృష్టి అపూర్వం. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ఆయన విద్యారంగానికి చేసిన అమూల్యమైన కృషికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపు. అన్నమాచార్య యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి, అలాగే ఏఐటిఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎం. వి. నారాయణ డాక్టర్ సుబ్బారావు విజయంపై అభినందనలు తెలిపారు.

## పి4పై అధికారులు వేగవంతం చేయండి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ః



మండలంలోని సచివాలయ సిబ్బంది పి4పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి బంగారు కుటుంబాల ఎంపిక విజయవంతం చేయాలని ఎంపీడీవో థామస్ రాజా పిలుపునిచ్చారు. బుధవారం సచివాలయ ఉద్యోగులతో పి4పై జరిపిన సమీక్షలో బంగారు కుటుంబాల ఎంపికతో నిరుపేద కుటుంబాలు అభివృద్ధి బాట బట్టి ఆర్థిక సమానత్వం పెంపొందుతుందని సూచించారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో పర్యటించి బంగారు కుటుంబాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించాలని సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఈఓఆర్డి ఈశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మదనపల్లె సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



దసరా పండగ పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగిశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను మండలంలోని కృష్ణాపురం, దిగువకృష్ణాపురం, వలసపల్లి, నవోదయ కాలనీ, గంగమ్మగుడి, మొలకలదిన్నె గ్రామాల్లో ఈ రోజు త్రైత సిద్ధాంత ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. దశ అంటే పది అని , ఖిరఖి అంటే నశింప జేయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింప జేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండుగ యొక్క అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అద్యక్షుడు, సభ్యులు డి.సురమోళి, నారాయణమ్మ శేఖర్ లీలావతి శ్రీదేవి సుమలత సునీత లీలాకృష్ణ, అవినాష్ , సునీల్, నంసింహ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన

రామసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని కురిజల గ్రామపంచాయతీ కురిజల గ్రామంలో డోర్ టు డోర్ యార్బేజ్ కలెక్షన్ గ్రీన్ అంబాసిడర్ ద్వారా చేయించడం జరిగింది. గ్రామంలో పారిశుద్ధ పనులు పరిశీలించి పారిశుద్ధ పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. గ్రామ పంచాయతీలో ఉన్న మంచినీటి నీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ పరిసరాలను శుభ్రంగా గ్రీన్ అంబాసిల ద్వారా చేయించి బ్లీచింగ్ పౌడర్‌ను చెల్లించారు. ట్యాంక్ కింద నీటి నిలువ లేకుండా మట్టిని తోలించి శుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శి కార్తీక కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, సర్పంచ్ మంగమ్మ, ఎంపిటీసీ దొడ్డిపల్లె ఆనంద గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి, కార్తీక ఇంజనీరింగ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్, సిఆర్‌పి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది

మైదుకూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

మండలం జీవీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి మల్లేష్ ఆధ్వర్యంలో ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా డా. మల్లేష్ మాట్లాడూతూ కుటుంబంలో మహిళ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గర్భిణిలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరుగుతుందని, అలాగే పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సుధా, శ్రీనాథ్ రెడ్డి, ఖలందర్, సుమతి, గాయత్రి బృంద, ఇలియరాణి మరియు ఆరోగ్య విస్తరణ అధికారి గురువయ్య, సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది, ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఫ్రెషర్స్ మరియు ఎన్ఎస్ఎస్ డే వేడుకలు,

మైదుకూరు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:




గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మైదుకూరులో ఫ్రెషర్స్ డే మరియు ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రిన్సిపాల్ డా. పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సామాజిక సేవ యొక్క ఉపయోగాన్ని, అలాగే విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో భాగమైతే పొందే ప్రయోజనాలను వివరించారు. ప్రతి విద్యార్థి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధికి అన్ని రకాల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ ప్రతిభను పాటలు, నృత్యాలు, స్కిట్లు, సందేశాల ద్వారా ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, ఆంగ్ల విభాగం లెక్చరర్ రాధారామ్, తెలుగు విభాగం లెక్చరర్ అనురాధ లక్ష్మి, ఫ్రెషర్స్ డే మరియు ఎన్ఎస్ఎస్ వేడుకలు అధ్యాపకులు, విద్యార్థుల సమగ్ర పాల్గొనికతో మరింత విశిష్టంగా, స్మరణీయంగా నిలిచాయి.

## సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి

చాపాడు. సెప్టెంబర్ 24.ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు యాపరాల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం సోమాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధారెడ్డి పల్లి గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుబ్బన్న, డీలర్ మునీశ్వరి, సోమాపురం నీటి సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంతో రైతు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైమ్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త.

భూవివాదంతో దంపతులపై దాడి చేయడంతో అవమానంగా భావించిన రైతు పొలంలోనే గుళికమందు తిని ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడు. బాధితుల కథనం మేరకు మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ ఎనుమలవారిపల్లెకు చెందిన కోలా రెడ్డెప్ప(82), కె.సరస్వతి(70) దంపతులు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. రెడ్డెప్ప రెండేళ్ల కిందట అదే గ్రామానికి చెందిన గుర్రప్ప వద్ద 63 సెంట్ల భూమిని కొనుగోలు చేశాడు. అయితే అదే ఊరికి చెందిన వేణు, కాంతమ్మ, రేణుక, హరి, నానీలు ఆ భూమిలో తమకూ భాగం ఉందని తరచూ రెడ్డెప్పతో గొడవ పడేవారు. బుధవారం దంపతులు పొలం వద్ద పనులు చేస్తుండగా ప్రత్యర్థులు గొడవకు దిగారు. ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో ఆగ్రహావేశాలతో దంపతులపై దాడి చేశారు. దీన్ని అవమానంగా భావించిన రెడ్డెప్ప పొలంలోనే గుళికమందు తిని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు బాధితులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స అందించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

## కార్మికులకు వేతనాలను సమరించాలి

మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :




ధర్నా చేపడుతున్న దృశ్యం

కార్మికులకు పనిగంటలను 8నుంచి 13కు పెంచుతూ శాసనసభలలో చేసిన తీర్మాణాలను ఉపసంహరించుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. పనిగంటలు పెంపును రద్దు చేయాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కార్మికులకు వేతనాలను 13ఏళ్ళుగా సవరించలేదని కనీస వేతనాలను ధరలకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఆందోళన చేస్తుంటే ఇందుకు విరుద్ధంగా కార్మిక వ్యతిరేక చర్యలకు కూటమి ప్రభుత్వం పూనుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శిన ముభారక్, తిరుమల, మాధవ్, గజపతి, మున్సిపల్ వర్కర్ యూనియన్ కార్యదర్శి చలపతినాయుడు, శ్రీనివాసులు, జానకి, లోకేష్, రవితేజ, పార్వతి, నాగమ్మ, భాగ్యమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్త ఉద్యమం

### బాస్ నేషనల్ కోఆర్డినేటర్ దుర్గం సుబ్బారావు

మదనపల్లె, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టనున్నట్లు భారతీయ అంబేద్కర్ సేన(బాస్)నేషనల్ కోఆర్డినేటర్ దుర్గం సుబ్బారావు స్పష్టం చేశారు. పూనా ఒప్పంద దుర్దినాన్ని పురస్కరించుకొని స్థానిక సూర్యటవర్స్‌లోని పంక్షన్‌హాలులో విడుదలై చిరుతైగల్‌కట్చి (వీసికే పార్టీ) భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం సుబ్బారావు మాట్లాడుతూ కులాల కులగణన, 1935 గరవ్నమెంటు ఆఫ్ ఇండియా, రాజకీయ, విద్య, ఉద్యోగ హక్కులు, ప్రైవేటు రంగంలో ప్రాతినిధ్య రిజర్వేషన్లపై సమగ్రంగా వివరించారు. వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ పోరాడి సాధించిన నియోజకవర్గాలను పునా ఒప్పందంలో కోల్పోవడం జరిగిందన్నారు. పూనా ఒప్పందం ద్వారా లభించిన ఓటుహక్కు బడుగుల బతుకులు మార్చలేకపోయిందని తెలిపారు. అంతేకాకుండా గ్లోబలైజేషన్ విధానాలతో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల మహిళలు, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ వర్గాలు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరమయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో కెవి.రమణ, వీసీకే పార్టీ కమిటి ప్రతినిదులు పల్లం తాతయ్య, ముత్యాలమోహన్, పి.శ్రీనివాసులు, రమణ, నంద్యాల శ్రీపతి, నీరుగట్టి రమణ, పీర్‌బాషా, దొరస్వామి, ఓబులేసు, ఇతర జిల్లాలకు చెందిన బాస్, వీసీకే నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



